క్లుప్తంగా

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

సిరిసిల్ల: జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పిట్టల దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరాఠీ పోష్ రాజ అజయ్‌కుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని శివనగర్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కరికె నరేందర్, మారంపల్లి రాజయ్య వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంటు బాలకిషన్, పారం లక్ష్మీనారాయణ, సుల్తాన్ ఎల్లయ్య, కట్కూరి ముకేశ్, గోక యాదగిరి, బుర్క గణేశ్, రోమాల లచ్చయ్య, బాణాల శారద, పిట్టల పూర్ణిమలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు.

నేడు పోలీస్ ఫ్లాగ్ డే

చందుర్తి: మండలంలోని లింగంపేట శివారులో నిర్మించిన పోలీసుల అమరవీరుల స్తూపం వద్ద సోమవారం ఉదయం 8గంటలకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ డివిజన్ స్థాయి పోలీసు ఉన్నతాధికారులు, సీఐలు, పలువురు ఎస్సైలు హాజరుకానున్నారన్నారు.

అర్హులైన రైతులకు రైతుభరోసా



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది అర్హులైన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా అందిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం టోని అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం అసలైన రైతులకు రైతుబంధు ఇవ్వకుండా తమ అనుచర గణానికి కోట్ల రూపాయలు కేసీఆర్, కేటీఆర్ కట్టబెట్టారని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడం తెలిసిన నాయకులు సర్పంచ్‌ల బిల్లులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, పెద్దూరి తిరుపతి, పర్శరాములు, సామల గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

జీవో 29ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: ప్రభుత్వం గ్రూపు 1 రీ నోటిఫికేషన్ లో భాగంగా తెచ్చిన జీవో 29ను రద్దు చేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో 29ను రద్దు చేయాలని కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని భీమ్ ఆర్మీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎరవెల్లి సందీప్, రాజు, దొబ్బల అరుణ్, ప్రవీణ్, దిలీప్, ఎగదండి సుధీర్, టేకుమల్ల అక్షయ్, బొడ్డు ప్రశాంత్, తదితరులున్నారు.

సన్మానం



ముస్తాబాద్: గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ముస్తాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎల్లమ్మల లక్ష్మణ్‌ను ఆదివారం గోపా సభ్యులు సన్మానించారు. గౌడ పేద విద్యార్థులు, గీత కార్మికులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు కదిరె పర్శరాములు, జిల్లా కోశాధికారి బాలాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మిపతి, రాజు, అంజయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమన్న మిత్ర మండలి ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట: తన పుట్టిన గడ్డకు సేవా చేయాలనే సంకల్పంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం సూచనలతో తన చిన్ననాటి మిత్రులు ఆదివారం 'సత్యమన్న మిత్రమండలి'ని ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా ముత్యాల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాయిని భాస్కర్‌రెడ్డి, రుద్రోజు భాస్కర్, చొక్కం భాస్కర్, గూడ అనిల్, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు బాలరాజు, కోశాధికారిగా శ్రీరామోజు దేవరాజులతో కమిటీ ఏర్పాటు చేశారు. మండలంలోని నిరుపేదలను ఆదుకుంటామని కమిటీ తెలిపింది. నిరుపేద యువతుల వివాహానికి ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. సాయం కావాల్సిన వారు 99632 55109, 94417 97308, 85008 17500లలో సంప్రదించాలని కోరారు.

పగలు రెక్కీ.. రాత్రి చోరీ

- వరుస దొంగతనాలతో వణుకు
- తాళం వేసిన ఇళ్లే టార్గెట్
- పనిచేయని సీసీ కెమెరాలు
- వలసకార్మికులపైనే అనుమానాలు
- వేలిముద్రలు సేకరిస్తున్న పోలీసులు



మండలంలోని రాజన్నపేటలో కాయితీ మహేందర్‌రెడ్డి ఇంట్లో 8 నెల లక్రితం దొంగలు పడి బీరువాలోని విలువైన వస్తువులు, బంగారం నగలు, నగదు ఎత్తుకెళ్లారు. రూ.3లక్షల నగదు, 8 తులాల బంగారం మాయమైంది. గ్రామంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో సులువుగా చోరీ చేశారు. సీసీ కెమెరాలు లేకపోవడంతో ఇప్పటివరకు దొంగల ఆచూకీ తెలుసుకోలేక పోలీసులు ఇబ్బంది పడుతున్నారు.

ఎల్లారెడ్డిపేట: తాళంవేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. పట్టపగలు రెక్కీ నిర్వహిస్తూ రాత్రి సమయాల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. జిల్లావ్యాప్తంగా 255 గ్రామాల్లోని సగం కంటే ఎక్కువ గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఫలితంగా దొంగల ఆచూకీ కనుక్కోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. ఎస్పీ అఖిల్ మహాజన్ ఇటీవల కమ్యూనిటీ పోలీసింగ్ అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకొని సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని రాజన్నపేటలో గతంలో 3నెలల్లోనే ఎనిమిది ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డారు. వరుస దొంగతనాలతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. తాజాగా వెంకటాపూర్‌లో మరాటి లచ్చవ్వ అనే మహిళ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. అంతకుముందు పది రోజుల క్రితం పోతిరెడ్డిపల్లిలోని పెద్దమ్మ ఆలయంలో చోరీకి పాల్పడి అమ్మవారి ఆభరణాలు ఎత్తుకెళ్లారు.

గతంలో 1225 పైగా ఏర్పాటు

జిల్లావ్యాప్తంగా 255 గ్రామపంచాయతీల్లో సుమారు 65 శాతం గ్రామాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. కెమెరాల నిర్వహణపై పట్టింపు లేకపోవడంతో సగానికి పైగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. జిల్లాలో 1225కు పైగా సీసీ కెమెరాలను గతంలో ఏర్పాటు చేశారు. అయితే ఇందులో వెయ్యికి పైగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గాలు సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టిసారించాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

వేలిముద్రల సేకరణలో పోలీసులు

జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వలసకార్మికుల రాక పెరిగింది. జిల్లాలో భవన నిర్మాణాల పనులు ముమ్మరంకావడం, వ్యవసాయ పనులు, కోళ్లషెడ్లలో పనిచేసేందుకు స్థానికంగా కూలీల కొరతతో చాలామంది మధ్యవర్తులు బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశాల నుంచి వేలాదిమంది కార్మికులను కాంట్రాక్టుపై ఇక్కడికి తీసుకొస్తున్నారు. అయితే కాంట్రాక్టర్లు ఇక్కడి అధికారులకు వారి వద్ద ఉన్న కూలీల సమాచారం ఇవ్వడం లేదు. వరుస దొంగతనాలు, అపరిచిత వ్యక్తుల సంచారం పెరగడంతో వారిపై పోలీసులు నిఘాపెట్టారు. 15 రోజులుగా జిల్లాలో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో వలసకూలీల వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో వలసకూలీల వివరాలతో కూడిన జాబితాను తయారు చేయడమే కాకుండా వేలిముద్రలు సేకరిస్తున్నారు. దొంగతనాలు జరిగిన సందర్భాల్లో వలసకార్మికుల వేలిముద్రలతో పోల్చి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.



నారాయణపూర్‌లో పనిచేయని సీసీ కెమెరా

నిఘా పెంచాం



వరుస దొంగతనాల నేపథ్యంలో నిఘా పెంచాం. పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్‌లో జరిగిన దొంగతనంపై విచారణలో భాగంగా వేలిముద్రలు సేకరించాం. గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితులు సులభంగా తప్పించుకుంటున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

– రమాకాంత్, ఎస్సై

సెలవుపూట పాఠశాల నిర్వహణపై ఆందోళన

సిరిసిల్లటౌన్: సెలవు పూట నిబంధనలు అతిక్రమిస్తూ పాఠశాల నిర్వహిస్తుడడంపై ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆదివారం తరగతులు నిర్వహిస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ తరగతులు బహిష్కరించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా తరగతులు నిర్వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనివాస్, ధనుష్, వెంకటేశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ ముత్యం మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్నల్ ఎగ్జామ్ టాప్–1, టాప్–2 జరిగిందని, తరగతులు నిర్వహించలేదన్నారు. పరీక్షల నిర్వహణ తర్వాత పిల్లలను ఇంటికి పంపించినట్లు తెలిపారు.

దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు



గంభీరావుపేట : మల్లారెడ్డిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ



ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ..

గంభీరావుపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపేటలో కొత్తపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్, సింగిల్‌విండో సీఈవో రాజయ్య, వైస్ చైర్మన్ ఆంజనేయులు, మా జీ ఎంపీటీసీ రాజేందర్, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కేడీసీసీబీ వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్మాస్‌పూర్‌లో ఆదివారం ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖానాపురం లక్ష్మణ్, బాలయ్య, దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

'ఆది' పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకోం

వేములవాడఅర్బన్: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖలు చేస్తే ఊరుకోబోమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పరిధిలోని పలువురికి మంజూరైన రూ.11 లక్షల 38,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్నివర్గాల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, సాగరం వెంకటస్వామి, సంఘస్వామి, చిలుక రమేశ్, పుల్కం రాజు, చిలువేరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడ పట్టణానికి చెందిన పిన్నంశెట్టి లక్ష్మీబాయి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

● **ఏఈవోల సమస్యలు పరిష్కరించాలి**

ముస్తాబాద్: క్షేత్రస్థాయిలో ఏఈవోలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఈవోలు కోరారు. మేడ్చల్‌లో జరిగిన సమావేశానికి ఆదివారం వారు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజులుగా వ్యవసాయశాఖలో ఉన్నతాధికారులు, ఏఈవోలకు మధ్య సమస్యల పరిష్కారానికి చర్చలు జరిగాయన్నారు. రైతు వేదికల్లో అటెండర్లను నియమించాలని, రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ సహాయకులను నియమించాలని కోరారు.

● **'గుడి కోసం ఏం చేశారో చెప్పాలి'**

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీరుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం కోసం ఎవరూ ఏం చేశారో చెప్పాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో టీటీడీ తరఫున వేణుగోపాలస్వామి ఆలయానికి నిధులు ప్రకటిస్తే.. ఆలయ కమిటీ నిర్లక్ష్యంతో మంజూరుకాలేదనే విషయం ఇటీవల టీటీడీ అధికారులను కలిస్తే స్పష్టమైందన్నారు. ఆలయ నిర్మాణ ప్రతిపాదనలు, ప్లానింగ్‌కు సంబంధించిన ఫైళ్లు సమర్పించకపోవడంతోనే ని.ధులు మంజూరుకానట్లు టీటీడీ అధికారులు తెలిపారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆలయ కమిటీ తామే అని చెప్పుకునే గడ్డం జితేందర్, గంట వెంకటేశ్ గౌడ్లు సమాధానం చెప్పాలని కోరారు. సమావేశంలో పారిపెల్లి సంజీవరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, అంతర్పుల తిరుపతి, దాసు, చందుపట్ల రామిరెడ్డి, నర్సయ్య, చందుపట్ల రాజిరెడ్డి, కిరణ్‌నాయక్, దొంతి రాజేంద్రరెడ్డి, అబ్దుల్, మానుకరాజు పాల్గొన్నారు.

● **సీపీఐ నాయకురాలు దత్తబాయమ్మ మృతి**

సిరిసిల్లటౌన్: సీపీఐ సీనియర్ నాయకురాలు దత్తబాయమ్మ మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులను ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు తదితరులు పరామర్శించారు. దత్తబాయమ్మ మృతదేహానికి జెండాకప్పిఅంతిమయాత్రలో పాల్గొన్నారు.

● **'రైతులకు బీఆర్ఎస్ ఏం చేసింది' ?**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రైతులకు ఏ న్యాయం చేశారని బీఆర్ఎస్ పార్టీ ధర్నా చేసిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తానని రూ.లక్ష వరకు కూడా చేయలేక చేతులెత్తేసిందన్నారు. గిట్టుబాటు ధర కూడా రైతులకు కల్పించలేకపోయిందన్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకుంటున్న కాంగ్రెస్‌పై బురద చల్లేందుకే బీఆర్ఎస్ ధర్నాలకు దిగుతుందన్నారు.

● **సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

గంభీరావుపేట: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని గోరింటాల, సముద్రలింగాపూర్ గ్రామాల్లో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, నాయకులు బంగ్ల రాజుగౌడ్, దేశెట్టి రాజశేఖర్, అజ్మీర భాస్కర్, అంజిరెడ్డి, జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రవచనాలు నిర్వహించడం అభినందనీయం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: పట్టణంలోని దువ్వ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మచే నిర్వహిస్తున్న శ్రీమత్ భాగవత సప్తాహ ప్రవచనాలను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆనంతరం వేణుగోపాల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి వేములవాడలో 7 రోజుల పాటు ప్రవచనాలు నిర్వహించడం అభినందనీయన్నారు. ఆధ్యాత్మిక భావం పెంపొందించడంతో పాటు జీవితంలో సన్మార్గంలో నడవడానికి ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు

పోస్టర్ ఆవిష్కరణ

పట్టణంలోని మున్నూరుకాపు సంఘం ఆవరణలో నవంబర్ 3న పెద్దపల్లి జిల్లాలో జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

కోనరావుపేట: జిల్లాలో ఈనెల 17, 18, 19 తేదీల్లో జరిగిన 68వ ఎస్జీఎఫ్ క్రీడాపోటీల్లో కనగర్తి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. అండర్ 17 బాయ్స్ ఖోఖోలో వెంకట్‌రెడ్డి, అండర్17 బాలికల విభాగం వాలీబాల్‌లో గుడిపెల్లి శిరీష , రవళిక, స్రవంతి, తేజశ్రీ ద్వితీయస్థానంలో నిలిచారు. సుల్తానాబాద్‌లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో కనగర్తి పాఠశాలకు చెందిన పులి నక్షత్ర, పల్లవి, శిరీష వాలీబాల్ జోనల్‌మీట్‌లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిని ప్రధానోపాధ్యాయులు వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇద్దరిపై కేసు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని స్క్రాప్ షాపుల యజమానుల నుంచి విలేకరినంటూ ఓ వ్యక్తి అక్రమ వసూళ్లకు పాల్పడుతుండగా 'విలేకరినంటూ అక్రమ వసూళ్లు?'అనే శీర్షికన శనివారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో పోలీసులు విచారణ జరిపి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదుచేశారు. ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం..మండలకేంద్రానికి చెందిన కనకయ్య మెకానిక్ షాపును ఆంజనేయులు అనే రిపోర్టర్ ఫొటో తీయగా రంగు శ్యామ్ అనే మరో రిపోర్టర్ రూ.8 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో కనకయ్య రూ.5 వేలు ఇస్తానని ఒప్పుకుని రూ.4,500 నగదుగా, రూ.500 ఫోన్‌పే ద్వారా పంపాడు. మరోమారు రూ.2 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీంతో ఆంజనేయులు, శ్యామ్ ఇద్దరు విలేకరులపై ఆదివారం కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మంత్రి మాటలు హాస్యాస్పదం

ఇల్లంతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వానాకాలం రైతుబంధు ఇవ్వడం కుదరదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలపడం హాస్యాస్పదమన్నారు.



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం నిలిచిపోయింది. రెండేళ్ల క్రితం పాత భవనం కూల్చివేసి, సీఎస్ఆర్ నిధులతో కొత్త భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పిల్లర్ల లెవల్‌లోనే పనులు ఆగిపోవడంతో ఒకే గదిలో విద్యార్థులు చదువుకుంటూ ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
విద్యాశాఖ ఏఈఈ, నాగరాజు, ఫోన్ నెంబర్ : 7093668083

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

రైతు భరోసా అందించాలి



వేములవాడలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చందుర్తి: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడఅర్బన్: వానాకాలానికి సంబంధించి రైతుభరోసాను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ చౌక్, వేములవాడ నందికమాన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి, బూర బాబు, రేగులపాటి రవిచందర్‌రావు, కొండపల్లి వెంకటరమణారావు, రాజేశం ఉన్నారు.

చందుర్తి: ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్‌చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన చేపట్టారు. వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వాలని మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, మాజీ ఏఎంసీ చైర్మన్లు గుల్లపల్లి నర్సింహారెడ్డి, అందే సుభాష్, కొండ రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి, నాయకులు నర్సింహారెడ్డి, పర్శరాములు, భాస్కర్, వెంకట్‌రెడ్డి, అప్సరా ఉన్నీసా, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ మాజీ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, యాది మల్లేశ్, చెవుల మల్లేశ్, మట్ట రాజిరెడ్డి, శెరయ్య, రాజమల్లు, మనోహర్, నల్లనర్సయ్య, శ్రీను, పల్లె సత్యం, జహంగీర్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల నాయకులు ధర్నా నిర్వహించారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింజేయాలన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండలకేంద్రంలోని ఇందిరాచౌక్ వద్ద కోరుట్ల, వేములవాడ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల, పట్టణశాఖల అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటి యాదవ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దయాకర్‌రావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగం యాదవ్, గంధ్యాడపు రాజు, బండ రమేశ్, ఖుతుబ్, మాణిక్యరావు, నారాయణ, ఎడబోయిన రాజు, సత్యం, కిషోర్, శివయ్య, ఆనందం, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. తంగళ్లపల్లిలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ... రైతులకు రైతు భరోసా ఇవ్వకపోతే సహించేది లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు మధు, రాజు, ప్రేమ్‌కుమార్, కుంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు సెస్ డైరెక్టర్ మల్లేశం, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ రవి మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ చంద్ పాషా, నాయకులు మాలోత్ సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



కోనరావుపేట: మండలంలోని రామన్నపేట గ్రామ శివారులో వంతెన నిర్మాణానికి రూ. కోటి 90 లక్షలు మంజూరుకావడంపై గ్రామస్తులు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర ఆగేష్, గరుగుల నాగిరెడ్డి, నేతుల దేవరాజ్, రేకుల లక్ష్మారెడ్డి, ములికె నవీన్, లావణ్య, తిరుపతి, రాజేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్‌మానేరులో 26 టీఎంసీలు



బోయినపల్లి: శ్రీ రాజరాజేశ్వర (మిడ్‌మానేరు) ప్రాజెక్టులో నీటిమట్టం 26.91 టీఎంసీలకు చేరింది. ఆదివారం ఎల్ఎండీకి 3,405 క్యూసెక్కుల మేర నీరు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ నుంచి వరదకాల్వ మీదుగా 5 వేల క్యూసెక్కుల మేర నీరు ఇన్‌ఫ్లోగా వస్తోంది.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గంభీరావుపేట: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరి శెట్టి తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని గోరింటాల, సముద్రలింగాపూర్ గ్రామాల్లో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.